క్లుప్తంగా

మంత్రి ఉత్తమ్‌కు సన్మానం



మంత్రి ఉత్తమ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న జెడ్పీటీసీ నర్సయ్య, తదితరులు

నేరేడుచర్ల : నీటి పారుదల, పౌర సరఫరాల శాఖల మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని సోమవారం నేరేడుచర్ల జెడ్పీటీసీ రాపోలు నర్సయ్య హైదరాబాద్‌లోని ఉత్తమ్ నివాసంలో మర్యాదపూర్వంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో హుజూర్‌నగర్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని జెడ్పీటీసీ ఆశాభావం వ్యక్తం చేశారు. ఆయన వెంట పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.

సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ కమిటీ ఎన్నిక

మునగాల : మండలంలోని నారాయణగూడెం గ్రామంలో సోమవారం తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఆరె.రామకృష్ణారెడ్డి అధ్యక్షతన సీనియర్ సిటిజన్స్ సమావేశమై గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. గ్రామశాఖ అధ్యక్షుడిగా పల్లె రామిరెడ్డి, ఉపాధ్యక్షుడిగా గరిడేపల్లి నర్సయ్య, కార్యదర్శిగా కొలకులపల్లి సంజీవరావు, జాయింట్ సెక్రటరీగా దాసరి వీరయ్య, కోశాధికారిగా అన్నెం పెద వీరారెడ్డి, ఈసీ సభ్యులుగా గోపిరెడ్డి ధనమ్మలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో తెలంగాణ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా నాయకులు నరాల రుక్మారావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రానికి బొమ్మలు బహూకరణ

గరిడేపల్లి : మండలంలోని రాయినిగూడెం గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రం– 2కు యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు దోసపాటి గణేష్ సోమవారం బొమ్మలను బహూకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా తాను సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

గ్రామ అభివృద్ధికి కృషి

మోతె : రావిపహాడ్ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు జెడ్పీటీసీ సభ్యుడు పందిళ్లపల్లి పుల్లారావు అన్నారు. నల్లగొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నిధుల కింద మంజూరైన ఐదు లక్షల రూపాయల వ్యయంతో మండలంలోని రావిపహాడ్‌లో నిర్మించ తలపెట్టిన సీసీ రహదారి నిర్మాణ పనులను సోమవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్యామలేని కోటేష్, నాయకులు తండు సతీష్, కోట మధుసూదన్‌రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

నడిగూడెం : మండల కేంద్రంలో బేతెస్థ క్రైస్తవ సంఘం ఆధ్వర్యంలో సోమవారం సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా మరిపెడ బంగ్లాకు చెందిన పాస్టర్ భాస్కర్ బైబిల్ సందేశాన్ని బోధించారు. పలువురు యువతీ, యువకులు ఆలపించిన భక్తి గీతాలు ఆకట్టుకున్నాయి. అనంతరం కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు కరుణకుమార్, కరుణాకర్, సామ్యేలు, క్రైస్తవులు పాల్గొన్నారు.

మిత్రుడి కుటుంబానికి ఆర్థికసాయం అందజేత



ఆర్థికసాయం అందజేస్తున్న మిత్రులు

మునగాల : మండలంలోని తాడువాయి గ్రామానికి చెందిన గట్టు కనకయ్య భార్య స్వరూప ఇటీవల అనారోగ్యానికి గురై మృతి చెందింది. దీంతో మునగాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1998– 99 విద్యా సంవత్సరంలో కనకయ్యతో పాటు పదవ తరగతి కలిసి చదివిన పూర్వ విద్యార్థులు తమ మిత్రుడి భార్య మరణించిందన్న సమాచారం తెలుసుకొని అతని కుటుంబాన్ని ఆదుకోవాలని సంకల్పించారు. 70 మంది కలిసి రూ.42వేలు పోగుచేసి కనకయ్య కుటుంబానికి అందజేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రెస్ క్లబ్ కార్యవర్గం ఎన్నిక

గరిడేపల్లి : మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ గరిడేపల్లి మండల నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. గరిడేపల్లి మండల అధ్యక్షుడిగా కొండా సైదులు, ప్రధాన కార్యదర్శిగా ఎల్లావుల వెంకటేష్‌లు ఎన్నికయ్యారు. గతంలో ఉన్న కమిటీని మిగతా సభ్యులుగా కొనసాగించాల్సిందిగా సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు ముచ్చర్ల గోపాలకృష్ణ, తాటికొండ లక్ష్మణ్, మేకపోతుల వెంకటేశ్వర్లుగౌడ్, నట్టి కోటేశ్వరరావు, ప్రధాని వీరయ్య, కొలిపాక జగదీష్, కడారి వెంకటేశ్వర్లు, ఎల్లావుల వెంకటేష్, జోష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్లు



రత్నవరంలో ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్



నడిగూడెంలో..

- ఇళ్ల మధ్యలో ఏర్పాటు
- రక్షణ వలయాలు కరువు
- మృత్యువాత పడుతున్న మూగజీవాలు
- భయాందోళనలో ప్రజలు

నడిగూడెం : మండల పరిధిలోని పలు గ్రామాల్లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ప్రమాదకరంగా ఉన్నాయి. ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ ఎలాంటి రక్షణ వలయాలు లేకపోవడంతో మూగ జీవాలు మృత్యువాత పడుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా నడిగూడెం మండల కేంద్రంలోని శ్రీ షిర్డీ సాయి మందిరం ఎదుట ఉన్న ట్రాన్స్‌ఫార్మర్, ఎస్సీ కాలనీ, రామాపురంలోని ప్రధాన రహదారి వెంట, ఇళ్ల మధ్య ఉన్న ట్రాన్స్‌ఫార్మర్, బృందావనపురంలోని ఎస్సీ కాలనీ, వల్లాపురం, నారాయణపురం, సిరిపురం, శ్రీరంగాపురం, రత్నవరం, ఎకలాస్‌ఖాన్‌పేట తదితర గ్రామాల్లో ఇళ్ల మధ్యనే ఎలాంటి రక్షణ వలయాలు లేకుండా ట్రాన్స్‌ఫార్మర్లు ఉన్నాయి. దీంతో వర్షాకాలంలో వానలు కురిసినప్పుడు, పిడుగుల శబ్దాలు వచ్చినప్పుడు ట్రాన్స్‌ఫార్మర్‌ల వెంట ఉంటున్న ప్రజలు బిక్కుబిక్కుమంటూ జీవిస్తున్నారు. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని భయాందోళన చెందుతున్నారు. పలు గ్రామాల్లో ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద వర్షాకాలంలో ఎర్త్ కూడా వస్తుందని ప్రజలు చెబుతున్నారు.

మూగజీవాలు మృత్యువాత..

మండలంలోని నడిగూడెం, వేణుగోపాలపురం, చాకిరాల, వల్లాపురం, బృందావనపురం, శ్రీరంగాపురం, రత్నవరం, తెల్లబెల్లి, వల్లాపురం తదితర గ్రామాల్లో వ్యవసాయ బావులు, బోర్లకు విద్యుత్‌ను సరఫరా చేసే ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద ఎలాంటి రక్షణ వలయాలు లేవు. దీంతో గత ఏడాది కాలంలో విద్యుదాఘాతానికి గురై దాదాపు 20 పాడి గేదెలు, ఆవులు, గొర్రెలు, మేకలు మృత్యువాత పడ్డాయని రైతులు అంటున్నారు. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద రక్షణ కంచె ఏర్పాటు చేయాలని అనేకసార్లు విద్యుత్ అధికారులకు విన్నవించినా స్పందన కరువైందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ రక్షణ కంచె ఏర్పాటు చేసి, ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

రక్షణ వలయాలు ఏర్పాటు చేయాలి



నడిగూడెంలోని శ్రీషిర్డీ సాయి మందిరం ఎదురుగా, పక్కన ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ప్రమాదకరంగా ఉన్నాయి. వాటి చుట్టూ ఎలాంటి రక్షణ వలయాలు లేవు. దీంతో ఎప్పుడు ప్రమాదం జరుగుతుందోనని భయంగా ఉంది.

– వినయ్, నడిగూడెం

విద్యుత్ అధికారులు స్పందించాలి



మా గ్రామంలో ఇళ్ల మధ్య, వ్యవసాయ బావులు, బోర్లు, పంట పొలాల మధ్య ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లు చుట్టూ ఎలాంటి రక్షణ వలయాలు లేవు. దీంతో నిత్యం మూగ జీవాలు మృత్యువాత పడుతున్నాయి. విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలి.

– లాల్ మహ్మద్, తెల్లబల్లి

అవినీతి రహిత పాలన అందించాలి

- ఎమ్మెల్యే నలమాద పద్మావతి



కోదాడ : సమావేశంలో మాట్లాడుతున్న కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతి

కోదాడ : కోదాడ నియోజకవర్గంలోని ప్రజలకు అవినీతి రహిత పాలన అందించాలని కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి కోరారు. సోమవారం కోదాడ మున్సిపాలిటీలో జరిగిన సన్మాన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. , కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందేలా కృషిచేయాలని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన విధానాలకు స్వస్తి పలకాలని, ప్రజలకు నిజాయితీగా మెరుగైన సేవలు అందించాలన్నారు. ఈ సందర్భంగా కోదాడ మున్సిపాలిటీ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష, మున్సిపాలిటీ ఉద్యోగులు, కౌన్సిలర్లు ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, కాంగ్రెస్ నాయకులు వంగవేటి రామారావు, లక్ష్మీనారాయణరెడ్డి, పారా సీతయ్య, ఏర్నేని బాబు, కందుల కోటేశ్వరరావు, గంధం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

గంజాయి రహిత కోదాడే లక్ష్యం

కోదాడ : కోదాడ పట్టణంలో గత ఐదు సంవత్సరాలుగా పాతుకుపోయిన గంజాయి దందాను కూకటి వేళ్లతో పెకిలించి వేస్తానని, గంజాయి రహిత కోదాడే తన లక్ష్యమని ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి అన్నారు. సోమవారం కోదాడలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికలు నీతి, అవినీతి మధ్య జరిగాయని, ప్రజలు నీతి వైపే నిలిచారన్నారు. కోదాడలో గంజాయిని నిషేధించాలని ఇప్పటికే పోలీస్ అధికారులతో మాట్లాడానని, సరిహద్దులో నిఘా పెంచడంతో పాటు పట్టణంలో సరఫరాపై కఠినంగా వ్యవహరించనున్నట్లు తెలిపారు. ఉద్యోగులు, పోలీసులు తమ విధులను నిజాయితీగా చేయాలని, తమ నుంచి ఎలాంటి ఒత్తిడి ఉండదన్నారు. అసెంబ్లీ సమావేశాల అనంతరం నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని సందర్శించి ప్రజల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. సమావేశంలో కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, వంగవేటి రామారావు, లక్ష్మీనారాయణరెడ్డి, ఏర్నేని బాబు, అల్తాఫ్ హుస్సేన్, పాండురంగారావు, సంతోష్‌రెడ్డి, బషీర్, జబ్బార్ తదితరులు పాల్గొన్నారు.

అంజిరెడ్డి కుటుంబానికి అండగా ఉంటాం



అంజిరెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే పద్మావతి, మాజీ ఎమ్మెల్యే చందర్‌రావు

కోదాడరూరల్ : కోదాడ మండల పరిధిలోని రామలక్ష్మీపురంనకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు అన్నెం పెద్ద అంజిరెడ్డి ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. సోమవారం గ్రామంలో నిర్వహించిన ఆయన దశదినకర్మకు ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా అంజిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంజిరెడ్డి కుటుంబానికి తాము అన్ని విధాలుగా అండగా ఉంటామని ధైర్యం చెప్పి భరోసా కల్పించారు. నివాళులర్పించిన వారిలో మాజీ ఎమ్మెల్యే చందర్‌రావు, పార్టీ మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్‌రెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, కొప్పుల శ్రీనివాసరెడ్డి, సాగర్‌రెడ్డి, పాపిరెడ్డి, సీతారాంరెడ్డి తదితరులు ఉన్నారు.

ఆలయంలో ఎమ్మెల్యే పద్మావతి పూజలు

కోదాడరూరల్ : కోదాడ పట్టణ పరిధిలోని బండపాలెంలో గల శ్రీదేవల్ బాలాజీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఈ నెల 17 నుంచి జనవరి 14 వరకు నిర్వహించనున్న తిరుప్పావై ఉత్సవ కరపత్రాలను ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, కౌన్సిలర్లు సామినేని ప్రమీల రమేష్, బత్తినేని హనుమంతరావు, చిలుకూరు ఎంపీపీ బండ్ల ప్రశాంతి, లక్ష్మీనారాయణరెడ్డి తదితరులు ఉన్నారు.

ప్రాణం ఉన్నంత వరకు ప్రజల పక్షమే

- మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

కోదాడ : ఎన్నికల్లో గెలుపోటములు సహజమని, తన ప్రాణం ఉన్నంత వరకు ప్రజల మధ్యే ఉండి వారి కోసం పోరాడుతానని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. సోమవారం కోదాడలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో జరిగిన బీఆర్‌ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓటమితో అధైర్య పడవద్దని ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిద్దామని ఆయన అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు, పార్లమెంట్ ఎన్నికలపై దృష్టి పెట్టి పని చేద్దామన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ కోసం కష్టపడి పని చేసిన నాయకులు, కార్యకర్తలకు అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పల్లా నర్సిరెడ్డి, కొండా సైదయ్య, శీలం సైదులు, చందు నాగేశ్వరరావు, కుక్కడపు బాబు, కందిబండ సత్యనారాయణ, గట్ల కోటేశ్వరరావు, ఇర్ల రోజారమణి తదితరులు పాల్గొన్నారు.

బస్సు సౌకర్యం కల్పించాలని ఆర్టీసీ ఎండీ సజ్జనార్‌కు ట్వీట్

మునగాల : మండలంలోని మారుమూల గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని సోమవారం నర్సింహాపురంనకు చెందిన సామాజిక ఉద్యమకారుడు డా.వేమూరి సత్యనారాయణ కోరారు. ఈమేరకు ఆర్టీసీ ఎండీ. వీసీ సజ్జనార్‌కు ట్వీట్ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మునగాలలో విలేకరులతో మాట్లాడారు. కోదాడ డిపో నుంచి కట్టకొమ్ముగూడెం, నరసింహాపురం, ఆర్లెగూడెం, కొండాపురం మీదుగా చిలుకూరు మండలం బేతవోలు వరకు, నరసింహాపురం నుంచి ఆకుపాముల మీదుగా హైదరాబాద్ వరకు మండలంలోని మారుమూల గ్రామాలైన నర్సింహులగూడెం, జగన్నాథపురం, కలకోవ, నేలమర్రి, కొక్కిరేణి గ్రామాలకు కోదాడ నుంచి బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల కోసం ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిన నేపథ్యంలో ఆయా గ్రామాలకు బస్సు సౌకర్యం లేకపోవడంతో ఈ పథకం నిరుపయోగంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులకు ఆర్టీసీ ఎండీ తక్షణమే బస్సులు ప్రారంభించే విధంగా ఆదేశాలు జారీ చేయాలని కోరారు.

అధికారులు సమన్వయంతో పనిచేయాలి

హుజూర్‌నగర్‌రూరల్ : రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతిఒక్కరికీ అందేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ అన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం అమలు చేసే ఆరు గ్యారంటీ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతివారం జరిగే ప్రజావాణి కార్యక్రమంలో అన్నిశాఖల అధికారులు పాల్గొని ప్రజల నుంచి వచ్చే వినతులు స్వీకరించి పరిష్కరించాలని చెప్పారు. స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి మంత్రి పదవి రావడం పట్ల హర్షం వ్యక్తం చేసి సమావేశాన్ని ముగించారు.

ఎంపీపీ ఇబ్బందులకు గురిచేస్తున్నారు

ప్రజల సమస్యలపై చర్చించకుండా, రైతుల ఇబ్బందులను పట్టించుకోకుండా ఎంపీపీ సమావేశం ముగించడం సరికాదని జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డితో పాటు బీఆర్‌ఎస్ ఎంపీటీసీలు అన్నారు. మండల పరిషత్ కార్యాలయం ఎదుట వారు విలేకరులతో మాట్లాడారు. ఎంపీటీసీలు చేసిన పనులకు సంబంధించిన బిల్లులపై సంతకాలు చేయకుండా ఎంపీపీ ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. మంత్రి ఉత్తమ్ చొరవ తీసుకుని బిల్లులు మంజూరు చేయించాలని కోరారు. ఈ సమావేశంలో డీసీసీబీ డైరెక్టర్ దొంగరి వెంకటేశ్వర్లు, ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి, తహసీల్దార్ నాగార్జున్‌రెడ్డి, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ లావణ్య, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

రాజకీయాల్లో గెలుపోటములు సహజం

- మాజీ ఎమ్మెల్యే సైదిరెడ్డి



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే సైదిరెడ్డి

హుజూర్‌నగర్ : రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజమని, గెలిచినా, ఓడినా ప్రజల కోసం పనిచేస్తూనే ఉంటానని మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. సోమవారం హుజూర్‌నగర్‌లోని ఓ ఫంక్షన్ హాల్‌లో జరిగిన బీఆర్‌ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజాసేవ కోసం రాజకీయాల్లోకి వచ్చానని, ప్రజల సంక్షేమం కోసమే పనిచేస్తానన్నారు. నాయకులకు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానన్నారు. కాంగ్రెస్ పాలన ఏం మార్పు తెస్తుందో కొద్దిరోజులు చూస్తే అర్థమవుతుందన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ ప్రతిపక్ష హోదాలో ప్రజాసమస్యల పరిష్కారానికి కీలక పాత్ర పోషిస్తుందన్నారు. సమావేశంలో జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు, హరిబాబు, అమర్‌నాథ్‌రెడ్డి, అమర్‌గౌడ్, వీరయ్య, రవినాయక్, తదితరులు ఉన్నారు.

ప్రకృతి సంపదను కాపాడుకోవాలి



దెక్కన్ సిమెంట్ పరిశ్రమలో ప్రతిజ్ఞ చేస్తున్న ఉద్యోగులు, కార్మికులు

పాలకవీడు : ప్రకృతి ప్రసాదించిన గనులు, ఖనిజ సందను కాపాడుకుంటూ భావితరాలకు అందించాలని మండలంలోని డెక్కన్ సిమెంట్ పరిశ్రమ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాసరాజు అన్నారు. సోమవారం పరిశ్రమలో గనుల పర్యావరణ, ఖనిజ సంరక్షణ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు రోజుల పాటు వారోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం ఉద్యోగులు, కార్మికులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమ చీఫ్ జనరల్ మేనేజర్ నాగమల్లేశ్వరరావు, డీజీఎంలు కళ్యాణచక్రవర్తి, మస్తాన్, శ్రీనివాసరావు, జగన్‌మోహన్‌రావు, నరసింహారావు, ఏజీఎం నరసింహారెడ్డి, చీఫ్ మేనేజర్‌లు ప్రవీణ్‌కుమార్, తిరుపతిరావు, గోపాలక్రిష్ణ సీనియర్ మేనేజర్‌లు రమణ, రమేష్, సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

వైభవంగా మాసకల్యాణం



స్వామివారి విగ్రహాల ఊరేగింపు నిర్వహిస్తున్న అర్చకులు, భక్తులు

మేళ్లచెరువు : కార్తీక సోమవారం సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ ఇష్టకామేశ్వరీ సమేత శ్రీ స్వయంభు శంభు లింగేశ్వరస్వామి దేవాలయంలో మాస కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు దేవాలయంలో స్వామివార్ల విగ్రహాలను పూలు, పట్టు పీతాంబ్రాలతో అందంగా అలంకరించారు. అనంతరం పుణ్యావచనం, పంచామృతాభిషేకాలు, మహన్యాస పూర్వక రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చనలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి విశేష అలంకరణ వంటి కార్యక్రమాలతో కల్యాణ ఘట్టాన్ని పూర్తి చేశారు. కార్యక్రమంలో ఈఓ కొండారెడ్డి, అర్చకులు విష్ణువర్ధన్ శర్మ, ధనుంజయశర్మ, భక్తులు పాల్గొన్నారు.

జిల్లా పూర్వ కలెక్టర్ ప్రత్యేక పూజలు

సూర్యాపేట జిల్లా పూర్వ కలెక్టర్ అమయ్‌కుమార్ శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయనకు అర్చకులు స్వామి వారి ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం పూలమాల, శాలువాతో ఘనంగా సత్కరించారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలని వినతి

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : మిచాంగ్ తుఫాన్ ప్రభావంతో ఇటీవల కురిసిన వర్షాలకు నష్టపోయిన మిరప రైతులను ఆదుకోవాలని కోరుతూ సోమవారం మండల రైతు సమాఖ్య ఆధ్వర్యంలో తహసీల్దార్ సురేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. మండల వ్యాప్తంగా నాలుగు వేల ఎకరాల్లో మిరప సాగు చేశారని, ఇప్పటివరకు ఒక ఎకరానికి దాదాపు లక్ష రూపాయలు పెట్టుబడి పెట్టారని, పంట కోత దశలో రైతులు నష్టపోయారని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల రైతు సమాఖ్య జేఏసీ అధ్యక్షుడు మోర్తాల నాగిరెడ్డి, బీఆర్‌ఎస్ మండల మాజీ అధ్యక్షుడు కందుల లక్ష్మారెడ్డి, శ్రీను, సైదిరెడ్డి, కొండల్ పాల్గొన్నారు.

మాలధారులకు అన్నదానం

మునగాల : మండల కేంద్రం శివారులోని శ్రీహరిహరసుత అయ్యప్పస్వామి దేవాలయంలో సోమవారం అయ్యప్ప మాలధారులకు అన్నదానం నిర్వహించినట్లు దేవాలయ కమిటీ చైర్మన్ తడకమళ్ల శ్రీనివాసాచారి గురుస్వామి తెలిపారు. అన్నదానానికి మండల కేంద్రానికి చెందిన కీ.శే.గాయం వెంకటరెడ్డి –కమలమ్మల జ్ఞాపకార్థం వారి మనుమరాళ్లు గాయం శ్రీలేఖ, శ్రీవల్లి ఐదు వేల రూపాయలు విరాళంగా అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో గురుస్వాములు, బొబ్బిలి సంజీవరెడ్డి, కొమ్ము ఈదారావు, గాయం శ్రీనివాసరెడ్డి, శ్రీనివాస్, రాంబాబు, పెద్ద వీరస్వామి పాల్గొన్నారు.

శివాలయాలకు పోటెత్తిన భక్తులు



హుజూర్‌నగర్ : భీమలింగేశ్వర ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు



కోదాడఅర్బన్ : కాశీవిశ్వేశ్వరుడికి అభిషేకం చేస్తున్న భక్తులు

కోదాడఅర్బన్ : కార్తీకమాసం చివరి సోమవారం కావడంతో దేవాలయాలు ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లాయి. పరమశివునికి అభిషేకాలు, ధ్వజస్తంభాల వద్ద మహిళల దీపాలంకరణలతో ఆలయాలు శివనామ స్మరణతో మారుమోగాయి. కోదాడ పట్టణంలోని శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలోని శ్రీకాశీ విశ్వేశ్వరునికి భక్తులు స్వయంగా అభిషేకం చేశారు.

శివుడికి ప్రత్యేక పూజలు

నడిగూడెం : కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా మండలంలోని రత్నవరంలో గల శ్రీహరిహర క్షేత్రంలోని శివుడికి సోమవారం ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు చేశారు.

వైభవంగా లక్ష బిల్వార్చన

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : మండల కేంద్రంలోని శ్రీభీమలింగేశ్వరస్వామి ఆలయంలో కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా సహస్ర లింగార్చన, లక్షబిల్వార్చన తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ ఈఓ గుజ్జుల కొండారెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ బెల్లంకొండ అమర్ తగు ఏర్పాట్లు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : కార్తీక మాసం చివరి సోమవారం కావడంతో మండలంలోని శివాలయాలకు భక్తులు పోటెత్తారు. మండల కేంద్రంలోని అన్నపూర్ణాదేవి విశ్వేశ్వర ఆలయం, మండలంలోని సోమప్ప దేవాలయంతో పాటు పలు శివాలయాల్లో ఆలయాల ప్రధాన అర్చకులు ఉగ్రదండి శివప్రసాద్ శర్మ, ఇటువంటి శ్రీనివాసశాస్త్రి, అన్నంబొట్ల ఫణికుమారశర్మలు వేద మంత్రోత్సవాల మధ్య స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు వెకువజామునే పుణ్యస్నానాలు ఆచరించి శివాలయాలకు తరలివచ్చి కార్తీక దీపాలు వెలిగించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ చైర్మన్ రాచకొండ రామకోటేశ్వర్‌రావు, రాచకొండ శ్రీనివాస్‌రావులు పర్యవేక్షించారు.

కౌన్సిలర్‌కు సన్మానం..

నేరేడుచర్ల శివాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, కౌన్సిలర్ కొణతం చిన వెంకట్‌రెడ్డిని సోమవారం ఆలయ కమిటీ చైర్మన్ రాచకొండ రామకోటేశ్వర్‌రావు ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీవాణి స్కూల్ డైరెక్టర్ కొణతం సీతారాంరెడ్డి, గుజ్జుల కోటేశ్వర్‌రావు, శ్రీరాములు తదితరులు ఉన్నారు.

బూరుగడ్డ ఆలయంలో..

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డలో గల శ్రీనల్లకట్ట సంతానలక్ష్మి సమేత రామలింగేశ్వరస్వామి దేవాలయంలో సోమవారం అర్చకులు లక్షబిల్వార్చన వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుప్రభాతసేవ, ఆరాధన, మంగళాశాసనం, పంచామృతాభిషేకం చేసి లక్షమారేడు దళాలతో (బిల్వార్చన) గావించారు. అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చిమట సైదులు ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్, ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, డీసీసీబీ డైరెక్టర్ దొంగరి వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ ముడెం గోపిరెడ్డి తదితరులు ఉన్నారు.

గరిడేపల్లి : కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా మండలంలోని కీతవారిగూడెం గ్రామంలోని శ్రీపార్వతీసమేత రామలింగేశ్వరస్వామి దేవాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి సుప్రభాత సేవ, గణపతి పూజ, పుణ్యాహవచనము, దీక్షాధారణ, లక్ష మారేడు దళాలతో లక్ష బిల్వార్చన, 365 శివలింగాలకు మహాలింగార్చన నిర్వహించారు. అనంతరం అన్నదాన చేశారు. కార్యక్రమంలో అర్చకులు రాయప్రోలు శ్రీరామయ్యశర్మ, భద్రయ్యశర్మ, ఉపేంద్రశర్మ, పవన్‌శర్మ, రాజశేఖర్ పాల్గొన్నారు.



నడిగూడెం : హరిహర క్షేత్రంలో..



హుజూర్‌నగర్‌రూరల్ : బూరుగడ్డలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న నాయకులు



గరిడేపల్లి : కీతవారిగూడెంలో..



నేరేడుచర్ల : శివాలయంలో వెంకట్‌రెడ్డిని సన్మానిస్తున్న ఆలయ చైర్మన్



హుజూర్‌నగర్‌రూరల్: బూరుగడ్డ శివాలయంలో..